విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల సోమవారం 9 సెప్టెంబర్ 2024 పేజీలు : 4 వేల : 2.00

# జర్నలిస్టుల కల నెరవేరింది

## ఇంటిస్థలాల మంజూరు పత్రాలను అందించిన సీఎం రేవంత్‌రెడ్డి



**మన వార్త** రవీంద్ర భారతిలో జవహర్ లాల్ హౌసింగ్ సొసైటీ జర్నలిస్టు సభ్యులకు సీఎం రేవంత్ రెడ్డి ఇంటిస్థలాలను మంజూరు చేశారు. 1105 మందికి ఇండ్ల స్థలాలు పట్టాలను ఇచ్చారు.ఎన్నో ఏళ్లుగా పోరాడిన జర్నలిస్టుల కల నెరవేరింది. ఇల్లు అనేది పెద్ద కల అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో జర్నలిస్టులకు పూర్తిగా స్వేచ్ఛ ఇస్తున్నామన్నారు. సొసైటీ సభ్యులకు భూమి స్వాధీన పత్రాన్ని అందజేశారు. మరణించిన జర్నలిస్ట కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. 1100 మంది జర్నలిస్టులకు పండగ రోజుని అన్నారు. సమస్యను పరిష్కరించే వారు బాధ్యతగా ఉండాలని అన్నారు. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న జర్నలిస్టుల ఇండ్ల సమస్యను పరిష్కారం చేశామన్నారు. జర్నలిస్టులు సమాజానికి సేవ చేసే డాక్టర్లు అని సీఎం రేవంత్? అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక చిక్కుముళ్లను పరిష్కరించిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో అసెంబ్లీ సమావేశాలకు జర్నలిస్టులకు అనుమతి లేదన్నారు. జర్నలిస్టులు వృత్తిపరమైన గౌరవాన్ని పెంచుకోవాలన్నారు. ఈ వ్యవస్థలపై నమ్మకం పెంచడమే మా ప్రభుత్వ లక్ష్యమన్నారు. జర్నలిస్టులు పార్టీ కార్యకర్తలుగా వ్యవహరించవద్దన్నారు. కొన్ని రాజకీయ పార్టీలే పత్రికలు నడుపుతున్నాయన్నారు. సిద్ధాంతాలను ప్రచారం చేసుకొనే పత్రికలు ఎక్కువయ్యాయన్నారు. కొంతమంది అనవసర రాద్ధాంతం చేస్తున్నారన్నారు. కొంతమంది ఏది పడితే అది మాట్లాడుతున్నారంటూ.. ఇలాంటి విధానానికి మీరే పరిష్కారం చూపాలన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికి న్యాయం చేస్తామన్నారు. అక్రిడేషన్లు, హెల్త్ కార్డులు ఇస్తామన్నారు. జర్నలిస్టులు సమస్యలు సృష్టించవద్దన్నారు .అసలు జర్నలిస్టుల కంటే కొసరు జర్నలిస్టులు ఎక్కువయ్యారని అన్నారు. నిజమైన జర్నలిస్టులను అగౌరవపరిచే ఉద్దేశం తమ ప్రభుత్వానికి లేదన్నారు. ప్రస్తుతం ఎవరు పడితే వారు యూట్యూబ్ ఛానల్ పెట్టుకుంటున్నారన్నారు. ఢిల్లీలో పనిచేసే తెలుగు జర్నలిస్టులకు కూడా వైద్యసదుపాయం అందేలా చర్యలు తీసుకున్నామన్నారు. కొంతమంది చిట్ చాట్‌లను కూడా బదనాం చేస్తున్నారన్నారు. గత పదేళ్లలో తెలంగాణలో ఏ వ్యవస్థకు పాలసీ లేదన్నారు. చిన్న, పెద్ద పత్రికలను ఎలా గుర్తించాలో ఒక నివేదకను తయారు చేయాలన్నారు. ప్రెస్ అకాడమీకి స్పెషల్ ఫండ్ కింద రూ. 10 కోట్లు కేటాయిస్తున్నామన్నారు. ఫ్యూచర్? సిటీలో మిగతా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రెస్? అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో కమిటీ వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, ఐఎంపీఆర్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదు

- ప్రజల ప్రభుత్వం కాంగ్రెస్...
- ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయి...
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...

**మన వార్త** తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మీడియా సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు సంతోషంగా ఉన్నారని హరీష్ రావు బాధపడుతున్నారన్నారు. రుణమాఫీ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకున్నారని తెలిపారు. హరీష్ రావు ఓర్వలేకనే అలా మాట్లాడుతున్నారని అన్నారు. రుణమాఫీపై గత ప్రభుత్వం అనుసరించిన విధానాలనే మా ప్రభుత్వం అనుసరిస్తోందని..కొత్తగా ఎలాంటి నిబంధనలు పెట్టలేదని వెల్లడించారు. పదేళ్లు అధికారంలో ఉండి రేషన్ కార్డులు ఎందుకివ్వలేదని హరీష్ రావును ప్రశ్నించారు. మొత్తం రూ. 31 వేల కోట్ల రుణమాఫీ చేసి తీరుతామని, రైతులను రెచ్చగొట్టే హరీష్ రావు ప్రయత్నాలు ఫలించవని ఆది శ్రీనివాస్.. మాజీ మంత్రి హరీష్ రావుకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చాడు. నేడు హైదరాబాదులోని గాంధీభవన్‌లో హరీష్ రావు ప్రెస్ మీట్ నిర్వహించిన విషయం తెలిసిందే అన్నారు.

# హైడ్రా సంచలన నిర్ణయం

GOVERNMENT OF TELANGANA
HYDRA
హైడ్రా సంచలన నిర్ణయం

**మన వార్త** హైడ్రా కూల్చివేతలపై నిరసనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో కమిషనర్ రంగనాథ్ వివరణ ఇచ్చారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లో ఇప్పటికే నిర్మించిన ఇళ్లను కూల్చివేయబోమన్నారు.కొత్త నిర్మాణాలు మాత్రమే పరిగణనలోకి తీసుకొని కూలుస్తున్నట్లు తెలిపారు. మల్లంపేట చెరువులో కూల్చివేస్తున్న భవనాలు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. రంగనాథ్ ప్రకటనతో ఇప్పటికే ఇళ్లు నిర్మించుకొని ఉంటున్న యజమానులకు భారీ ఊరట కలిగింది.

# మాదాపూర్ ఉద్రిక్త వాతావరణం

## కిరోసిన్ ఒంటిపై పోసుకొని ఆత్మహత్యాయత్నం

**మన వార్త** మాదాపూర్ లోని సున్నం చెరువు పరిధిలోని ఆక్రమణలను ఈరోజు తెల్లవారుజాము నుంచి హైడ్రా అధికారులు కూల్చివేస్తున్నారు. 26 ఎకరాల్లో ఉన్న ఈ చెరువు పరిధిలోని ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్లలో నిర్మించిన షెడ్లు, భవనాలను హైడ్రా అధికారులు కూల్చివేస్తున్నారు.భారీ బందోబస్తు మధ్య కూల్చివేతలపర్వం కొనసాగుతుండగా అక్కడ ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. మాదాపూర్ లో కూల్చివేతలను అడ్డుకునే ప్రయత్నం చేసిన స్థానికులు... హైడ్రా అధికారులు మాదాపూర్, బోరబండ, బాచుపల్లి, అమీనాపూర్ లలో ఏకకాలంలో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్నారు. సున్నం చెరువు, కత్వా చెరువు పరిధిలోని పలు ఆక్రమణలను కూల్చివేస్తున్న అధికారుల తీరుపైన భవన నిర్మాణాలు చేసుకున్న యజమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.దీంతో నిర్మాణాలకు చెందిన యజమానులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయినా అధికారులు వెనక్కి తగ్గలేదు. ఒంటిపై కిరోసిన్ పోసుకుని అధికారులను బెదిరించిన ఐదుగురు...దీంతో కిరోసిన్ ఒంటిపై పోసుకొని ఐదుగురు ఆత్మహత్యాయత్నం చేసుకుంటామని బెదిరించారు. తమ భవనాలు కూల్చివేస్తే ఒంటికి నిప్పంటించుకుంటామని... అధికారులను హెచ్చరించారు. ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారని అధికారులను నిలదీశారు. తాము పిల్లాపాపలతో ఉన్నాం ఎక్కడికి వెళ్లాలంటూ వారు గగ్గోలు పెట్టారు. తమ నివాసాలను కూల్చి వేయకూడదని, అక్కడి నివాసితులు కన్నీళు పెట్టుకున్నారు.పర్మిషన్లు వచ్చాకే ఇల్లు కట్టుకున్నాం వదిలేయండి అంటూ వేడుకోలు...తమకు అన్ని పర్మిషన్లు వచ్చిన తర్వాతనే ఇంటి నిర్మాణాలు చేపట్టామని ఎంతో కష్టపడి ఈ ఇల్లు కట్టుకున్నాం వదిలేయండి అంటూ అధికారులను వేడుకుంటున్న దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రాజకీయ నాయకులను, డబ్బున్న వాళ్ళని వదిలేసి పేదవాళ్లపైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతాపం చూపిస్తుందని వారు అసహనం వ్యక్తం చేశారు.

# ఆ నీరు తాగితే సర్వరోగాలు పోతాయి

## పాండవ లంకకు పర్యాటకుల తాకిడి



**మన వార్త** ప్రకృతి అందాలకు నెలవు ఈ జలదృశ్యం. భారీ వర్షాలతో ఎత్తైన కొండల నుంచి వచ్చే నీటి నురగల జలపాతం దగ్గర సందడి చేస్తూ, ఎంజాయ్ చేస్తున్నారు టూరిస్టులు.వర్షాలకు గుట్టపై నుంచి నీరు వస్తుండటం ఆకట్టుకుంటుంది. అంతేకాదు ఆ నీరు తాగితే సర్వరోగాలు నయమైపోతాయట, దీంతో ఆ నీటిని తాగేందుకు, ఆ నీటిలో స్నానం చేసేందుకు అడవి బాట పడుతున్నారు జనం. ఒక్కరు కాదు, ఇద్దరు కాదు నిత్యం వందల సంఖ్యలో పర్యాటకులు జాలవారుతున్న జలపాతంలో స్నానం చేసి, ఆ నీటిని తాగి, బాటిల్స్ లో ఇంటికి తెచ్చుకుంటున్నారు. వీకెండ్‌లో భారీగా పర్యాటకులు తరలివస్తున్నారు.పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని వెన్నంపల్లి, జాఫర్‌ఖాన్ పేట సరిహద్దుల్లో రామగిరి ఖిల్లాకు ఆనుకుని ఉన్న పాండవ లంకకు పర్యాటకుల తాకిడి పెరిగింది. పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు.పాండవులు వనవాస సమయంలో ఈ లొంకలో కొన్ని రోజులు గడిపినట్లు గుట్టపైన పాండవుల చరిత్ర ఆనవాళ్లు ఉన్నాయి. అంతేకాదు వారు ఏర్పాటు చేసిన శివలింగం ఇప్పటికి ఇక్కడ దర్శనమిస్తోంది. శ్రీరాముడు కూడా తన వనవాస సమయంలో ఈ శివలింగాన్ని పూజించినట్లు స్థల పురాణం చెబుతోంది. వనవాస సమయంలో భీముడి గద గుట్టపై నుండి జలపాతం వద్ద కింద పడడంతో గదను పోలిన ఆనవాళు ఉన్నాయి.జలపాతంతో ఏర్పడ్డ ఆ గుండంలో స్నానం చేస్తే అంత మంచి జరుగుతుందని నమ్మకం. కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల అపార విశ్వాసం. అంతేకాదు వర్షాకాలంలో గుట్టపై నుండి వచ్చే నీటిలో స్నానం చేసి, ఆ నీటిని తాగితే సర్వరోగాలు నయమవుతాయని, రామగిరి ఖిల్లా గుట్ట నుండి పాండవుల లంక వరకు ఈ గుట్టపై సంజీవనితోపాటు అనేక ఔషధ గుణాలున్న చెట్లు ఉన్నాయి. ఈ నీటిని తాగితే సర్వరోగలు నయమవుతాయని ఈ ప్రాంతానికి క్యూ కడుతున్నారు టూరిస్టులు. అయితే ఈ ప్రాంతానికి వెళ్లేందుకు సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ జలపాతం వద్దకు రోడ్డు సౌకర్యాన్ని కల్పించాలని పర్యాటకులు కోరుతున్నారు. అయితే.. ఈ కొండపై వివిధ రకాల ఔషధ మొక్కలు ఉన్నాయి. ఆయుర్వేద ఆకులన్నీ నీటిలో కలిసి ఔషధంగా మారుతోంది. దీంతో అన్ని రకాల రోగాల నుంచి విముక్తి లభిస్తుందని స్థానికులు నమ్ముతున్నారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికా QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## తెలంగాణ ఉద్యమంలో ప్రజా కవి కాళోజీ

# స్ఫూర్తి మరువలేనిది



**మన వార్త** తెలంగాణ ఉద్యమంలో ప్రజా కవి కాళోజీ స్ఫూర్తి ఇమిడి ఉందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి సెప్టెంబర్ 9 సందర్భంగా వారి సేవలను కేసీఆర్ స్మరించుకున్నారు.ప్రజాపక్షం నిలిచి ధిక్కారమే జీవితంగా స్ఫూర్తివంతమైన జీవితాన్ని గడిపిన మానవతావాది కాళోజీ అని కేసీఆర్ కొనియాడారు. పుట్టుక.. చావుల మధ్య బతుకంతా తెలంగాణ కోసమే అర్పించిన అక్షర తపస్వి కాళోజీ అని కీర్తించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తాను బయలుదేరిన నాడు నిండు మనసుతో కాళోజీ దీవించారని ఈ సందర్భంగా కేసీఆర్ గుర్తుచేసుకున్నారు.నూతన తెలంగాణ రాష్ట్రంలో కాళోజీ స్ఫూర్తి కొనసాగే దిశగా వారి జన్మదినాన్ని తెలంగాణ భాషా దినోత్సవంగా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిందని కేసీఆర్ గుర్తుచేశారు. తెలంగాణ భాష, సాహిత్యాలలో విశేషంగా కృషి చేసిన వారికి కాళోజీ పురస్కారాన్ని ఏర్పాటు చేసుకొని సాహితీవేత్తలను గౌరవించుకున్నామని అన్నారు. రాష్ట్ర వైద్య విశ్వవిద్యాలయానికి కాళోజీ పేరు పెట్టుకున్నామని, వరంగల్లో కాళోజీ కళా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. కాళోజీ కవి, ఆలోచనలు అన్నివేళలా ఆదర్శమని పేర్కొన్నారు.

## సుజాతనగర్‌లో నిలిచిపోయిన నీళ్లు చెరువులు తలపిస్తున్న రోడు

**– పట్టించుకోని గ్రామపంచాయతీ సిబ్బంది**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 8 ( మన వార్తా ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం సుజాతనగర్ 14వ వార్డురోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి వర్షాకాలం కావడంతో ఆ గుంటలలో నీరు నీరు ఉండి దోమలు విపరీతంగా ఉండటంతో ఆ ఏరియాలో నివసిస్తున్న గ్రామ ప్రజలు దోమ కాటు గురై మలేరియా చికెన్ గునియా టైఫాయిడ్ లాంటి జ్వరాలు బారిన పడుతున్నారు ఎన్నిసార్లు చెప్పినా సెక్రెటరీ గ్రామ సిబ్బందిని పట్టించుకోవటం లేదు గుంటలు పూడ్చలేదు ఇక నైనాగుంతలు పూడ్చిప్రయత్నం చేయకపోతే ఉన్నంత అధికారులకు కలెక్టర్ గారి దృష్టికి తీసుకుపోతామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## రాజన్న ఆలయ అన్నదాన ట్రస్టు కు 4లక్షల50 వెయిల విరాళం..



**వేములవాడ, సెప్టెంబర్ 08 (మన వార్త ప్రతినిధి నందు రావు):** రాజన్న ఆలయంలో భక్తుల కు ఉచిత అన్నదాన ప్రసాదం కల్పించబడుతుంది ఈ అన్నదానం ట్రస్టు నకు విరివిగా విరాళాలు ఇవ్వాలని ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాన్ పిలుపు ను స్ఫూర్తిగా తీసుకుని వేములవాడ వాస్తవ్యులు గోలి కవిత తిరుపతి దంపతులు, ఆదివారం స్వామి వారిని దర్శించుకున్న అనంతరం ఆలయ అధికారులకు రాజన్న నిత్యాన్నదాన ట్రస్ట్ కు 4లక్షల 50 వెయిల రూపాయల ను అందజేసినారు. ఈ కార్యక్రమంలో స్థానిక మునిసిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ ,కూరగాయల కొమురయ్య , సాగరం వెంకటస్వామి, చిలుక రమేష్, సంఘ స్వామి , ఆలయ పర్యవేక్షకులు వరి నరసయ్య ఉన్నారు.

## మహబూబ్ నగర్ పట్టణం నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ భవనం సర్వ సభ్య సమావేశము

ఖో-ఖో క్రీడా సంఘము
సర్వసభ్య సమావేశము మరియు ఎన్నికలు

**మహబూబ్ నగర్. సెప్టెంబర్. 08 (మన వార్తా ప్రతినిధి )**
ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కో కో క్రీడా సంఘము అధ్యక్షుడిగా మరోసారి ఎన్నికైన ఒబెదుల్ల కొత్వాల్ పట్టణ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా లోని నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ భవనం సర్వ సభ్య సమావేశము మరియు ఎన్నికల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కో కో క్రీడా సంఘము అధ్యక్షుడిగా మరోసారి ఒబెదుల్ల కొత్వాల్ ఏకగ్రీవంగా ఎన్నికైనరు. దీనిలో భాగంగా వివిధ జిల్లాల నుంచి నగర్ కర్నూలు జిల్లా నుండి 20 మంది ,నారాయణపేట జిల్లా నుండి 15 మంది, వనపర్తి జిల్లా నుంచి పదిమంది, గద్వాల నుంచి 15 మంది సీనియర్ క్రీడాకారులు వ్యాయామ విద్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు దాదాపు 90 మంది ఈ సమావేశానికి హాజరయ్యారని ఉమ్మడి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఒబేదుల్లా కోత్వాల్ జిఏ విలియం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కోకో సంఘము ప్రతినిధిగా వేల్పుల కుమార్ ఎన్నికల అధికారిగా పవన్ కుమార్ రెడ్డి, రైల్వే టీం కోకో శిక్షకులు నరేష్ పాల్గొని కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కొత్వాల్ మాట్లాడుతూ కోకో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా అను దాదాపు 27 సంవత్సరాలు కొనసాగుతున్నానని మరోసారి ఎన్నుకోవడం పై కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో జిల్లా కేంద్రంలో రాష్ట్ర ,జాతీయ స్థాయి కోకో పోటీ లు నిర్వహించడానికి మరియు జిల్లా కేంద్రానికి కోకో అకాడమీ తేవడానికి కృషి చేస్తామన్నారు.

## బి. మహేష్ కుమార్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన
## మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి

**కుత్బుల్లాపూర్,సెప్టెంబర్,08,(మన వార్త)**
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడుగా నియమితులైన బి. మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పట్నం సునీత మహేందర్ రెడ్డి, మేడ్చల్ -మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మరియు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు డా.ఎఎవిజె జేమ్స్, దమ్మని శ్రవణ్ కుమార్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, నర్సింగ్ రావు, నరేష్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యంత్రాంగం సూచనలను పాటిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

BHADRADRI KOTHAGUDEM
POLICE
B.ROHITH RAJU, I.P.S.
SUPERINTENDENT OF POLICE

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 8 (మన వార్త ప్రతినిధి )**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం రాబోయే రెండు రోజుల్లో జిల్లాకు భారీ వర్షసూచన నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం సూచనలను పాటిస్తూ ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఒక ప్రకటనను విడుదల చేశారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని సూచించారు. వరద నీటితో ప్రమాదకరంగా మారిన రోడ్లను దాటడానికి ప్రయత్నం చేయొద్దని సూచించారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు,వంకలు,నదులు,చెరువుల వద్దకు చూడటానికి వెళ్లి ప్రమాదాలకు గురికావద్దని తెలిపారు. వర్షాలు తగ్గే వరకు వ్యవసాయ పనులకు మరియు పశువులు కాయడానికి వెళ్లకుండా ఉండాలని సూచించారు. ఇతర శాఖల అధికారుల సమన్వయంతో జిల్లా పోలీసు శాఖ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. భారీ వర్షాల కారణంగా అకస్మాత్తుగా వాగులు మరియు నదులలో నీటిమట్టం పెరిగే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలు అధికారుల సూచనలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని,అవసరమైతే ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఎవరికైనా విపత్కర పరిస్థితి ఎదురైతే వెంటనే డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీసు వారి సేవలను పొందాలని తెలియజేసారు..

## సింగభూపాలెం ప్రాజెక్టు కుంగిన చోట పరిశీలించిన సిపిఎం మండల కమిటీ బృందం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 8 ( మనోవార్త ప్రతినిధి)**
సింగభూపాలెం ప్రాజెక్టు అధికారుల ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా నాసిరకం నిర్మాణం చేపట్టడం వలన గత కొన్ని రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షం కారణంగా సింగభూపాలెం ప్రాజెక్టు నిండుకుండలా ఉన్నది యొక్క ప్రాజెక్టు నిర్మాణానికి 2016లో గత ప్రభుత్వం 20 కోట్ల రూపాయలు కేటాయించినప్పటికీ ప్రాజెక్టు గురైన దగ్గర ప్రొటెక్షన్ వాల్ నిర్మించి ప్రాజెక్టు నిర్మాణాన్ని నాసిరకం లేకుండా పటిష్ట నిర్మాణం చేయాలని సిపిఎం నాయకత్వంలో గత అనేకసార్లు అధికారులకు చెప్పినప్పటికీ ఈ రోజున సింగభూపాలెం ప్రాజెక్టు చెరువు కట్ట కృంగింది ప్రాజెక్టు కుంకుబాటు గురైన చోట గండి ఏర్పడితే ప్రాజెక్టులో ఉన్న నీళ్ళని బయటకు వరదల వచ్చి వేపల గడ్డ నరసింహ సాగరు బృందావనం భావ క్యాంపు గ్రామాలు జల సమాధి అవకాశం ఉందని తక్షణమే అధికారులు వచ్చి కుంగిన చోట మరమ్మత్తులు నిర్వహించోట పటిష్ట నిర్మాణం చేపట్టాలని సిపిఎం పార్టీ మండల కమిటీ కోరుతున్నది కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్. నర్రా శివరామకృష్ణ. కాత్రాల తిరుపతిరావు. కొండె కృష్ణ. నల్లగోపు పుల్లయ్య. బచ్చలకూర శ్రీనివాసరావు. ఉడుగుల శ్రీకాంత్. చల్లా ఏడుకొండలు. సిపిఎం సీనియర్ నాయకులు చింతాల శ్రీను. సట్టు తిరుపాలు. వీర్ల ముత్తయ్య. కుంచం రాంబాబు.

## శ్రీ నారాయణ గురుదేవ్ 178వ జయంతి వేడుకల్లో మర్రి రాజశేఖర్ రెడ్డి...

**మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 8 మన వార్త ప్రతినిధి అంతోని** : శ్రీ నారాయణ ఎడ్యుకేషన్ అండ్ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీ నారాయణ విద్యా భవన్ లో కేరళ వాసులు పవిత్ర%శీ%గా భావించే శ్రీ నారాయణ గురుదేవ్ 178వ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. మలయాళీ సోదర సోదరీమణులను కలుసుకోవడం, వాళ్ల సంప్రదాయాలు తెలుసుకోవడం సంతోషంగా ఉన్నదని అన్నారు, అదే విధంగా నాయరాయణ గురువు గురించి మాట్లాడుతు , పూర్వం కులమతాల పట్టింపులు ఎక్కువగా ఉన్న సయంలోనే, ఒక మతం ఒక దేవుడు అనే నినాదంతో అందరినీ ఏకతాటి పై నడిపించి, దళితులకు ఆలయ ప్రవేశం కోసం కృషి చేసి, మరియు ఎన్నో సంస్కరణలకు ఆజ్యం పాసిన మహా గురువు అన్నారు. ఈ కార్యక్రమంలో జగతి రాజు,సువర్ణ అనిల్ కిషోర్. విజయశాంతి. కుమార్,పులిక్కలేదత్, .రాఘవ. పాల్గొన్నారు.

## పట్టణ ఆర్యవైశ్య సంగం ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం....

**వేములవాడ సెప్టెంబర్ 08 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
వేములవాడ పట్టణంలోని పట్టణ ఆర్యవైశ్య ఆధ్వర్యంలో మండప హనుమాన్ ఆలయం వద్ద ఏర్పరచినటువంటి వినాయకుని వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణ ఆర్యవైశ్య నిర్వహకులు మాట్లాడుతూ ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం మధ్యాహ్నం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రేనికింది అశోక్ కార్యనిర్వాహక అధ్యక్షులు కొత్త అనిల్ కుమార్ ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, కోశాధికారి కటుకం సత్యనారాయణ మరియు పట్టణఆర్యవైశ్య సభ్యులు మరియు భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు కట్కూరి శ్రీనివాస్ ప్రముఖ భాను ఏజెన్సీస్ అధినేత నగుబోతు రవీందర్ పోకల సంతోష్, పోకల రాజేందర్,దొంతుల శ్రీనివాస్, గంప గోపాల్,తాటికొండ రాంబాబు,చింత నందయ్య, కోటగిరి రాము, కృష్ణమోహన్, ఏగిన రమేష్,చక్కినాల అశోక్, దెబ్బేటి శ్రీనివాస్,గజవాడ నాగరాజు,కముతాల శ్రీనివాసు, తదితరులు పాల్గొన్నారు.

# ఇక ట్రాఫిక్ కష్టాలు దూరం...

**-తీరనున్న వేములవాడ వాసులు, రాజన్న భక్తుల కష్టాలు...**

**-మారనున్న పట్టణ రూపురేఖలు, ఆలయం, పరిసరాలు.....**

**వేములవాడ సెప్టెంబర్ 08 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)** ఎన్నో ఏండ్ల నాటికల నెరవేరునుంది. వేములవాడ పట్టణవాసులు, రాజన్న భక్తులకు ట్రాఫిక్ కష్టాలు దూరం కానున్నాయి. మెరుగైన వసతులు అందుబాటులోకి రానున్నాయి. వేములవాడ మూలవాగు బ్రిడ్జి నుంచి ఆలయం దాకా రోడ్డు వెడల్పు పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కృషి తో విస్తరణ పనులకు మోక్షం లభించింది. భూ సేకరణ సంబంధించి నోటిఫికేషన్ జారీ అయింది. శనివారం తెలంగాణ ప్రభుత్వం, రాజన్న సిరిసిల్ల కలెక్టర్ కార్యాలయం వారు భూ సేకరణ నిమిత్తం ప్రకటన విడుదల చేశారు..ఆలయం.. పట్టణాభివృద్ధి. ఒక వైపు ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ. 50 కోట్లు మంజూరు చేసిందని, ఇప్పుడు రోడ్డు వెడల్పు పనులకు ప్రకటన విడుదల కావడంతో ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ విప్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంతోపాటు ఆలయం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. దూరం కానున్న ట్రాఫిక్ కష్టాలురాజన్న ఆలయానికి ఏటా భక్తుల రద్దీ పెరుగుతుంది. దానికి అనుగుణంగా పట్టణంలో రోడ్డు విస్తరణ లేకపోవడంతో వాహనదారులు, భక్తులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. స్పష్టమైన ప్రణాళిక పక్కా ఆచరణ. కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళిక పక్క ఆచరణతో ముందుకెళ్తుంది. ఇందులో భాగంగా ఇప్పటికే వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు వేగంగా దర్శనం కల్పించేందుకు బ్రేక్ దర్శనాన్ని అమలులోకి తీసుకొచ్చింది. విజయవంతంగా కొనసాగుతుంది. అలాగే భక్తుల ప్రీతిపాత్రమైన మొక్కు కోడె మొక్కుకు వినియోగించే కోడెల సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. దీనిపై ప్రభుత్వ వేములవాడ ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించి కోడెల సంరక్షణకు మూడు షెడ్లు నిర్మింప చేశారు. గోశాలలో సీసీ నిర్మాణం, అలాగే డ్రైనేజీ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. గోవులకు పచ్చ గడ్డి, దాణా అందిస్తున్నారు. ఎక్కువ సంఖ్యలో ఉన్న కోడెలను అర్హులైన రైతులకు ఇప్పటికే అందజేశారు.

# గ్రామ ప్రజలకు అండ గాదె ప్రభాకర్ పటేల్..

**–ఉన్న ఊరే కన్నతల్లి అనే భావన...**

**జమ్మికుంట,సెప్టెంబర్ 08( మన వార్త (ప్రతినిధి)** గ్రామ ప్రజలకు గంద్రపల్లె సేవ ఫౌండేషన్ అధ్యక్షులు గాదె ప్రభాకర్ పటేల్ చేయుతనందిన్తు అండగా నిలుస్తున్నారు.జమ్మికుంట మండలం గంద్రపల్లి గ్రామంలో ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ తన వంతు సహకారం అందిస్తున్న గాదె ప్రభాకర్ పటేల్ తన స్వగ్రామంలో ఆశాడపు రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిందగా, 25 కిలోల బియ్యం, 2000 రూపాయలు నగదు సహాయాన్ని మృతుని కుటుంబానికి అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఉన్నవూరు కన్న తల్లి అనే భావనతో గ్రామ ప్రజలకు ఆపద వస్తె నేనున్నాను అంటూ తనవంతు సహాయాన్ని అందిస్తున్నారు.ఈ సందర్భంగా విషయం తెలుసుకున్న గ్రామస్తులు గ్రామంలో జరిగే ప్రతీ కార్యక్రమంలో తన వంతు సేవలందిస్తున్న గాదె ప్రభాకర్ పటేల్ ని అభినందిస్తూన్నారు.

# భావి పౌరుల భవిష్యత్తుకు గురువులే పునాది

**–సెట్విన్ చైర్మన్ ఎన్ గిరిధర్ రెడ్డి ...**

**జహీరాబాద్, సెప్టెంబర్ 8 (మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** విద్యార్థుల భవిష్యత్తు ను తీర్చి దిద్దేది గురువులేనని తెలంగాణ రాష్ట్ర సెట్విన్ చైర్మన్ ఎన్ గిరిధర్ రెడ్డి అన్నారు. జహీరాబాద్ ట్రస్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గురు పూజోత్సవంలో గిరిధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయా పాఠశాలల్లో మెరుగైన విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో పౌరుడు ఏ రంగంలోనైనా రాణిస్తున్నారంటే, అతని విజయం వెనుక గురువు ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. ఇప్పుడున్న గురువులు కూడా మిగతా గురువుల ప్రోత్బలంతోనే ఈ స్థాయికి ఎదగరాన్నారు. ప్రభుత్వ సూచనల మేరకు ప్రైవేటు విద్యాసంస్థలు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని సూచించారు. ట్రస్మా చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఎంఈఓ బస్వరాజ్ మాట్లాడుతూ తక్కువ ఫీజులతో అన్ని వర్గాల వారికి విద్యను అందిస్తున్న ట్రస్మా సభ్యులందరికీ ధన్యవాదాలు తెలుపుతూ, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, నాయకులు మల్లికార్జున్, డాక్టర్ అలిమొద్దీన్, జనార్ధనరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సంతోష, విఠల్, శంకర్, సునీత, సరోజ, అయ్యప్పరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ కులపెద్దల నియామకం..

**జమ్మికుంట, సెప్టెంబర్ 08( మన వార్త ప్రతినిధి):**

ఆబాది జమ్మికుంట పెద్దమ్మ తల్లి ఆవరణంలో ముదిరాజ్ కుల బంధువులు బోళ్ల సుధాకర్ అధ్యక్షతన పెద్దమనుషలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.పెద్దమనుషులుగానేదురు బుచ్చయ్య,బోళ్ల రాజేందర్,పిట్టల సదానందం,ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో మత్స్య పరిశ్రమ సహకార సంఘం అధ్యక్షులు బోళ్ల సుధాకర్, ఉపాధ్యక్షులు నేదురి మల్లికార్జున్, కార్యదర్శి కంకణాల బిక్షపతి, డైరెక్టర్లు నేదురు సమ్మయ్య, బోళ్ల స్వామి, నేదురి రాజు,నేదురి శంకర్,మరియు ముదిరాజ్ కులబా%శీ%దవులు సభ్యులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్లు పట్టివేత..

**జమ్మికుంట, సెప్టెంబర్ 08( మన వార్త ప్రతినిధి):**

అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ రవి తెలిపారు. సీఐ వివరాల ప్రకారం సీఐ తన సిబ్బందితో జమ్మికుంటలో పెట్రోలింగ్ చేస్తుండగా కోరపల్లి వద్ద రెండు ఇసుక ట్రాక్టర్లు ఎదురురాగ వాటిని పట్టుకుని విచారించగా ఆ ట్రాక్టర్లకు ఇసుక తరలించడనికి ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.డ్రైవర్ ఓనర్లు వీర్ల రఘు పోతిరెడ్డిపల్లి,తోట సంపత్ పోతిరెడ్డిపల్లి కి చెందిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

# రాష్ట్ర స్థాయి అవార్డు గ్రహీతకు సన్మానం

**జహీరాబాద్, సెప్టెంబర్ 8 ( మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** ప్రైవేటు పాఠశాల నిర్వహిస్తూ, రాష్ట్ర స్థాయి అవార్డు పొందిన వెంకటయ్య ను ట్రస్మా ఆధ్వర్యంలో సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, ఎంఈఒ బస్వరాజు లు సన్మానించారు. చిన్నతనంలోనే పోలియో భారిన పడి రెండు కాళ్ళు చచ్చుబడి ఏమాత్రం నడువ లేని స్థితిలో ఉండి, ఉన్నత చదువులు చదువుకుని, ప్రైవేటు పాఠశాలను నడుపుతున్న, వికలంగుడైన వెంకటయ్య ను అభినందించారు. అనంతరం ప్రవేటు విద్యాసంస్థల ప్రిన్సిపల్ లు కృష్ణారెడ్డి, శ్రీశైలం, గౌతం, చంద్రశేఖర్ లను ట్రస్మా అధ్యక్షులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ట్రస్మా సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం

**గండీడ్ . సెప్టెంబర్ .08. (మన వార్త ప్రతినిధి ):** బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. ఆదివారం గండీడ్, మహమ్మదాబాద్ మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం గండీడ్ మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి గండీడ్ మండలం బిఆర్ఎస్ పార్టీకి కంచుకోట లాంటిదని స్థానిక సంస్థల ఎన్నికలలో జడ్పిటిసి, ఎంపీపీ,ఎంపిటిసిలను సర్పంచులను గెలిపించుకోవడానికి గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి రైతుకి రైతుబంధు ఇచ్చామని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత లేనిపోని నిబంధనలు పెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేస్తుంది అని అన్నారు. రైతులకు ఇస్తామన్న రెండు లక్షల రుణమాఫీ విషయంలో ప్రభుత్వం విఫలమైందని సాంకేతిక కారణాలు చూపెడుతూ ఒక కుటుంబానికి ఒకే రేషన్ కార్డు ప్రామాణికంగా తీసుకొని రైతులకు రుణమాఫీ చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తుందని రైతులకు అన్యాయం చేస్తే రైతుల పక్షాన నిలబడి న్యాయం జరిగే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని అన్నారు.ఎన్నికల్లో ప్రకటించిన 6 గ్యారంటీల పథకం విఫలమైందని ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలలో వ్యతిరేకత స్టార్ట్ అయిందని స్థానిక సంస్థల ఎన్నికలలో ఓటుతో సమాధానం చెప్పాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, గండీడ్,మహమ్మదాబాద్ మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెంట్యా నాయక్,బిక్షపతి,నాయకులు రాం చంద్రారెడ్డి,రామ్ రెడ్డి,రాజేశ్వర్,అశోక్ రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్లు,మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి చేయూత..

**జమ్మికుంట, సెప్టెంబర్ 08( మన వార్త ప్రతినిధి):**

పదవ తరగతి బ్యాచ్ మిత్రులు తోటి మిత్రుని కుటుంబానికి చేయూత అందించారు. ఇటీవల నిమ్మ కుమార్ మృతి చెందగా మృతుని కుటుంబానికి 25 వేల నగదు ఆర్థిక సహాయంగా అందించారు.ఈ కార్యక్రమంలో చిన్నింటి నాగేంద్ర ,రాజ్ కుమార్ పొనగంటి ప్రభాకర్ , జూపాక శ్రీనివాసు,సంపత్ శ్యాము వేణుగోపాల్ జి రవీందర్ పాల్గొన్నారు.

# ప్రకృతి లిక్కర్ మార్ట్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

**హైదరాబాద్ ఇంచార్జ్ భాస్కర్ చారి, సెప్టెంబర్ 9, (మనవార్త)**

గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగ ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ లో ఉన్నటువంటి ప్రకృతి లిక్కర్ మార్ట్ లో యాజమాన్యం ఏర్పాటు చేసినటువంటి గణపతి ఘనంగా పూజలు అందుకుంటున్నారు. ఆదివారం ప్రకృతి లిక్కర్ మార్ట్ యాజమాన్యం,కుటుంబ సభ్యులు గణపయ్యకు మంగళహారతులు, పూలు, కొబ్బరికాయలు, నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రకృతి లిక్కర్ మార్ట్ ఆవరణలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి గణపతిని దర్శించుకుని మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో దర్శన్ గౌడ్, దయానంద్ గౌడ్,వెంకటేష్ గౌడ్, ఓంప్రకాష్ గౌడ్,శ్యామ్ ప్రసాద్ చారి,రవికిశోర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# యూట్యూబర్లపై ఘాటు వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి

- **అసలు కంటే కొసరు ఎక్కువైంది...**
- **మేము ఎవరిని జర్నలిస్టుగా చూడాలో మీరే చెప్పండి...**
- **జర్నలిస్టు పదానికి అర్థం మీరే చెప్పండి...**

**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, సెప్టెంబర్ 9, (మనవార్త)**

యూట్యూబర్లను ఉద్దేశిస్తూ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పుడు విపరీతం ఎలా అయిందంటే అసలు కంటే కొసరుదే ఎక్కువైందని, ఎవరిది యూట్యూబో తెలుస్తలేదు.. ఎక్కడపడితే అక్కడ వెళ్లిపోయి ఏది పడితే అది మాట్లాడుతున్నారు. ఎవరేమన్నా అంటే చూశారా జర్నలిస్టులపై దాడి అంటూ చెబుతున్నారు.. జర్నలిస్టు పదానికి అసలు అర్థం ఏమిటో మీరే చెప్పండి.. మేము ఎవరిని జర్నలిస్టుగా చూడాలి మీరే చెప్పండి. మెడలో పట్టీలు వేసుకొనిఓ ట్యూబ్.. ఆ ట్యూబ్ కు నేను కూడా జర్నలిస్టును అని బయలుదేరితే వాళ్లు వ్యవహరించే విధానాన్ని బట్టి ప్రజలు వ్యవహరిస్తారంటూ జర్నలిస్టు అనే పదానికి మీరే అర్థం చెప్పాలంటూ, మీలో నిజమైన జర్నలిస్టుగా ఎవరిని గుర్తించాలో మీరే చెప్పండి అంటూ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.

# ఆకెరు ముప్పు ప్రాంతాల్ని సందర్శించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని

**సెప్టెంబర్ 6 (మన వార్తా ప్రతినిధి)**

ఖమ్మం జిల్లా రూరల్ మండలంలోని కస్నా తండా అకేరు వరద ముప్పుకు గురైనటువంటి గ్రామాన్ని సందర్శించి ఖమ్మం జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో దుప్పట్లు, 5 కేజీల రైస్ ప్యాకెట్,వంట నూనె,దుస్తులు, పంపిణీ చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వారితోపాటు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మౌలానా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండి సురేష్,జమ్ముల జితేందర్ రెడ్డి,తాటి వెంకటేశ్వర్లు, రావి శివరామ, సిహెచ్ సీతామాలక్ష్మి, కృష్ణా,పోటు కలవతి,ఏపురి లతదేవి,సర్పంచ్ అజ్మీరా రమూర్తి,ఎంపీటీసీ బాణోత్ రాముర్తి, ఏఐఎస్ఎఫ్ రామకృష్ణ, ఏఐవైఎఫ్ శ్రవణ్ కుమార్, మదుపల్లి లక్ష్మణ్, శివ పాల్గొన్నారు.

## రేపటి ప్రజావాణి కార్యక్రమం రద్దు జిల్లా కలెక్టర్ జితేష్

Sri JITESH V.PATIL

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 8 (మన వార్త ప్రతినిధి)** కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ నందు సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రద్దు చేయడం జరిగిందని చెప్పారు ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి రేపటి ప్రజావాణి కార్యక్రమానికి రావద్దని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు

## వినాయక మండపాలను సందర్శించిన ఏసిపి పురుషోత్తం రెడ్డి

**గజ్వేల్ సెప్టెంబర్ 8(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను ఆదివారం సందర్శిస్తూ మండప ఆర్గనైజర్లు కార్యవర్గ సభ్యులకు పోలీస్ డిపార్ట్మెంట్ తరపున తీసుకుంటున్న చర్యల గురించి తెలియపరుస్తూ మండపాలను సందర్శించిన , గజ్వేల్ ఎసిపి పురుషోత్తం రెడ్డి ,గజ్వేల్ సిఐ సైదా ,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణపతి నవరాత్రి వేడుకలను ఆనందోత్సవాల మధ్య ఉత్సవాలు జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు ఇవ్వకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. మరియు వివిధ డిపార్ట్మెంట్ అధికారులకు సంబంధించిన నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఏ చిన్న సమస్య ఉన్న ఆ డిపార్ట్మెంట్ అధికారికి ఫోన్ చేసి తెలపాలని సూచించారు. వినాయక మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రులు జరుపుకోవాలని సూచించారు.

## దశ దిశ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కోనేరు చిన్ని

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 8( మన వార్తా ప్రతినిధి )**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపర్ బజార్ ఏరియా సిపిఐ సీనియర్ నాయకుడు కూకట్ల కిషోర్ తండ్రి దశ దిశ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కోనేరు చిన్ని పాల్గొని వారి కుటుంబానికి సంతాపం తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మసూద్ మండల నాయకులు జక్కుల శీను జక్కుల సంపత్ తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయుడికి నివాళులర్పించిన ఎమ్మెల్యే TRR

**గండిడ్,సెప్టెంబర్ 08 ( మన వార్త ప్రతినిధి )** గండిడ్ మండలం గాదిర్యాల్ గ్రామానికి చెందిన రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు,సీనియర్ ఉపాధ్యాయుడు టి.వెంకటయ్య గారు మరణించడం జరిగింది.పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు గాదిర్యాల్ లోని వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి,పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.పాడే మోసి అంతిమయాత్రలో పాల్గొన్నారు. అంత్యక్రియల్లో చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి గారు పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పల్లకి సేవ...

**వేములవాడ సెప్టెంబర్ 08 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

పట్టణ ఆర్యవైశ్య సంఘం మహాసభ వేములవాడ ఆధ్వర్యంలో ఈరోజు పల్లకి సేవ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య మహిళా సోదరీమణులు శ్రీ రాజరాజేశ్వర స్వామికి శ్రీ రాజరాజేశ్వరీ దేవికి శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వార్లకు పట్టు వస్త్రాలు పూలు పళ్ళు పట్టణ ఆర్యవైశ్య సంఘం తరఫున సమర్పించారు మరియు పురవీధులలో శ్రీ మహాగణపతి సేవను ఊరేగించారు ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం మహాసభ పట్టణ భవన నిర్మాణ కమిటీ మరియు వేములవాడ పట్టణ సంఘం అనుబంధ సంఘాలైన అభ్యుదయ సంఘాలు మహిళా సంఘం ఆవోప వేములవాడ యూనిట్ డివైన్ వాసవి క్లబ్ వనిత క్లబ్ వనితా కపుల్స్ క్లబ్ మంటప హనుమాన్ భజన మండలి సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ పాల్గొని కార్యక్రమానికి సహకరించారు జై వాసవి జై జై వాసవి.

## వేములవాడలో శివ పార్వతుల, గణపతి సిద్ది బుద్ధి కల్యాణ మహోత్సవ ఏర్పాటు..

**–శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి ఆహ్వాన పత్రిక స్థానిక అందజేత...**

**వేములవాడ సెప్టెంబర్ 08 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**వేములవాడ శ్రీ వాసవి అభ్యుదయ సంఘం మరియు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 15 తేదీ ఆదీవారము రోజున శివపార్వత్తులు మరియు గణపతి సిద్ధిబుద్ధి కళ్యాణ మహోత్సవం ఏర్పాటు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆహ్వాన పత్రిక స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి శ్రీ వాసవి అభ్యుదయ సంఘం మరియు ఉత్సవ కమిటీ సభ్యులు అందచేసి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ వారు మాట్లాడుతూ వేద బ్రాహ్మణోత్సములచే నిర్వహించ బడే శివ పార్వతుల మరియు గణపతి సిద్ది బుద్ధి కల్యాణ మహోత్సవ సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. అదే విధంగా ప్రజలందరికీ ఇదే మా పిలుపుగా ప్రతి ఒక్కరూ ఈ మహోత్సవంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి అభ్యుదయ సంఘ అధ్యక్షులు ఎర్ర శ్రీనివాస్ మంజుల , ఉత్సవ కమిటీ అధ్యక్షులు తాటికొండ పవన్ వాణి, మహిళ ఉత్సవ కమిటీ అధ్యక్షురాలు మంచాల సౌజన్య రాజశేఖర్, తాటికొండ శ్యామ్, యాడ సంతోష్, మొటూరి శ్రీనివాస్, బొడ్ల ప్రసాద్ హరిత , కట్కూరి సంతోష్, గందె నాగరాజు సునీత , జిల్లా వేణు హాసిని , రమణ, డిడిగా రమణ,బొడ్ల శ్రీనివాస్ స్వప్న ,చిరంజీ సునీత ప్రసాద్, బొడ్ల శ్రీనివాస్ స్వప్న, గంప శంకర్ స్వప్న, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మా వాటా మాకివ్వండి ముదిరాజ్ మహాసభ

తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ
జిల్లా ముఖ్య నాయకుల సమావేశం

**కమలాపూర్ సెప్టెంబర్ 08 (మనవార్త ప్రతినిధి కళ్యాణ్ )**

తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ హనుమకొండ జిల్లా అధ్యక్షులు డా మౌటం కుమారస్వామి ముదిరాజ్ పిలుపుమేరకు కమలాపూర్ మండల ముదిరాజ్ బంధువులు జిల్లా ముఖ్య నాయకులు సమావేశానికి హాజరు కావడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ జాతీయ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆశీస్సులతో, జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావుల జగదీశ్వర్ ప్రసాద్ ముదిరాజ్ అధ్యక్షతన చేపట్టినటువంటి "హలో ముదిరాజ్ చలో వరంగల్" జిల్లా ముఖ్య నాయకుల కార్యక్రమానికి శారదా ఫంక్షన్ హాల్ కేయూ పెద్దమ్మ గడ్డ హనుమకొండలో అశేష ముదిరాజ్ బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం లో ముదిరాజుల హక్కుల సాధనకై జాతిని ఐక్యం చేద్దాం, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ముదిరాజ్ రాజకీయ పునాది వేద్దాం, ముదిరాజ్ రాజ్యాధికారం సాధిద్దాం, ముదిరాజ్ హక్కులకై పోరాడుదాం, ముదిరాజ్ జాతిని బిసి– డి నుండి బీసీ–ఏలోకి మార్చుకుందాం.అనే అంశాలపై మా ముదిరాజ్ బంధుమిత్రులతో చర్చించడం జరిగిందని. భవిష్యత్ తరాల పిల్లల బ్రతుకులకు బంగారు బాట వేద్దాం, బానిస బ్రతుకులను అంతం చేద్దాం అనే నినాదంతో బాధ్యతగా యువత ముందుకు రావాలని, భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాలని, కాసాని వీరేష్ ముదిరాజ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావుల జగదీశ్వర్ ప్రసాద్ ముదిరాజ్, మరియు వివిధ జిల్లాల నుండి వచ్చిన ముదిరాజ్ మహిళలు, ముదిరాజ్ అన్న తమ్ముళ్లు ఇట్టి సమావేశాన్ని విజయవంతం చేసినందుకు హనుమకొండ జిల్లా అధ్యక్షులు డా, మౌటం కుమారస్వామి ముదిరాజ్ కృతజ్ఞతలు తెలిపారు.ఇట్టి కార్యక్రమానికి హాజరైనటువంటి కొండ మొగిలి, మౌటం రమేష్ బాబు, వెంగళ శ్రీనివాస్, బుర్రి రాజేందర్, మౌటం బాలాజీ, మౌటం జయశంకర్,పిట్టల రవి, గంధసిరి రాజేష్, మౌటం వినోద్, గంధసిరి అనిల్, మౌటం మురళీకృష్ణ, జంగిలి అశోక్, బండి లక్ష్మీనారాయణ.మౌటం రమేష్ బెల్లంపల్లి కుమారస్వామి పిట్టల లింగమూర్తి సతీష్ మౌటం అశోక్ మైసమ్మ బిక్షపతి మౌటం రాజు మౌటం నంబయ్య తదితరులు పాల్గొన్నారు

### శ్రీ బాలల గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో

## గణపయ్యకు ప్రత్యేక పూజలు

**జమ్మికుంట, సెప్టెంబర్8( మన వార్త ప్రతినిధి )**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో భాగంగా శ్రీ గణపతి మహోత్సవాలను పురస్కరించుకొని స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీ ఎంట్రన్స్ లో శ్రీ బాలల గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విగ్నేశ్వరుని మండపం వద్ద గణపయ్యకు పురోహితులు రేవూరి రతన్ శర్మ చే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ వారు మాట్లాడుతూ శ్రీ బాలల గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సుమారు గత 20 సంవత్సరాల నుండి గణపతి నవరాత్రి ఉత్సవాలు కమిటీ సభ్యుల సహకారంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో కమిటీ సభ్యులు వారి కుటుంబ సమేతంగా భక్తిశ్రద్ధలతో పాల్గొని పూజలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం కూడా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా గణపతి మండపం వద్ద మహిళల కోలాటాలు,నృత్యాలతో కోలాహలం నెలకొంది అన్నారు .ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేవూరి వసంత్ శర్మ, పబ్బకి రాజగోపాల్, గర్రెపల్లి వెంకన్న, దొంతుల జగదీశ్వర్, శివనాధుని కిషన్,వొల్లాల సతీష్, అనంతుల రాజు, లక్ష్మీనారాయణ చారి, ఎల్లయ్య, రాము,నవీన్ , ఋషి,సాగర్, సంతోష్, రాకేష్,అనిల్, ఉపేందర్,సన్నీ, బన్నీ,రాజు, సతీష్,వరుణ్ మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.